



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 8


# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





## – ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, తలకొండపల్లి పి.ఏ.సి.ఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు పండిస్తున్న రైతులకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచి వర్షానికి ధాన్యం తడవకుండా, రైతులకు మిగతా 2లో

# కురుమల అభివృద్ధికి కృషి

## –దేవునిఎర్రవల్లిలో కురుమ సంఘం ప్రారంభం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) :
కురుమల అభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేష్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో శ్రీమల్లిఖార్జున కురుమ సంఘం నూతన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కురుమలు ఐక్యమత్యంగా ఉండాలని, కురమలు రాజకీయంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం కురుమల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కురమలను రాజకీయంగా ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ క్యామ మల్లేష్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జీ దేశమోళ్ల ఆంజనేయులు, రాంచంద్రపురం కార్పోరేటర్ పుష్పనాగేష్, మండల అధ్యక్షులు కసిరె వెంకటేశ్, ఉపాధ్యక్షులు దండు సత్తి, గ్రామ అధ్యక్షులు కరికె సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజు, కురమ సంఘం సభ్యులు శ్యామలయ్య, అంజయ్య, చంద్రయ్య, కుమార్,బక్కయ్య, ఎదిర రాములు, చీర శ్రీనివాస్, పత్తి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు కరికె గోపాల్, మాజీ ఉపాధ్యక్షులు రమేష్, లింగం, రమేష్, రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలసి బీజేపీ నాయకులు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 18): చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశేశ్వర్‌రెడ్డిని శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ బీజేపీ నాయకులు బరిగెల రాజుగౌడ్,మాజీ కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, బాకీ విలాస్,జపాల సుధాకర్,వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హై టెన్షన్ వైర్లు తగిలి భగ్గుమన్న వేప చెట్టు






## ఒకేసారి భయభ్రాంతులైన.. హుడా కాలనీ బస్తివాళ్ళు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 18):
మహేశ్వరుని నియోజకవర్గం లోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనప్రియ మహానగర్ పక్కనే ఉన్న హుడ కాలనీలో ఒకేసారి పెద్ద శబ్దంతో పచ్చటి వేప చెట్టుపై మంటలతో మండుతున్న ప్రజలు చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే... మిట్ట మధ్యాహ్నం హై టెన్షన్ వైర్లు హైపవర్ కరెంట్తో వేపచెట్టు కొమ్మలు టచ్ కావడంతో దాదాపు ఒంటిగంట పదిహేను నిమిషాలకు పెద్దపెద్ద శబ్దాలతో ఒకేసారి మంటలు రావడం అప్పుడే చుట్టుపక్కల ఉన్న వారి ఇండ్లలో ఎలక్ట్రిషన్ ఫ్రీజీ , హెయిర్ కూలర్‌లు, ఫ్యాన్లు సామాగ్రిలు పాడైపోయాయి. వెంటనే హుడా కాలనీ బస్తివాళ్ళు ఏమైందని ఇంట్లో నుండి పరుగు పరుగున బయటికి రావడంతో పచ్చటి వేప చెట్టు భగభగ మండుతున్న విధానాన్ని చూసి భయభ్రాంతులతో చలచదురైనా పిల్లలు పెద్దలు అరుపులతో బయటికి వచ్చారు. మిగతా 2లో

## సేవాలాల్ గుడికి అందె బాబయ్య విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయానికి బీజేపి నాయకుడు అందెబాబయ్య తన వంతుగా విరాళాన్ని అందించాడు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెంకన్నగూడ తాండాలో గల సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ అభివృద్ధి కోసం బీజేపి నాయకుడు అందెబాబయ్య రు.25 వేల విరాళాన్ని అందించారు. ఈ సందర్బంగా తాండా వాసులు అందెబాబయ్యను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్బంగా అందెబాబయ్య మాట్లాడుతూ ఎంతో భక్తితో కొలిచే సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి కోసం తనవంతుగా ఆర్థిక సహాయం కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి నాయకులు వంశీకృష్ణ, ప్రశాంత్ ముదిరాజ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని ఫరూఖ్‌నగర్ వెంకటేశ్వర కాలనీ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ గౌస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం మొదటి వార్డులో గల వెంకటేశ్వర కాలనీ వాగు సమీపంలో 35 నుండి 40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉండటాన్ని గమనించిన కాలనీ వాసుల సమాచారం మేరకు అక్కడకి వెల్లి చూడగా మృతదేహం పడి ఉందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతుడు బిక్షాటన చేస్తూ కాలకృత్యాల కోసం వాగు సమీపంలోనికి వచ్చి కిందపడి చనిపోయి ఉండవచ్చని, మృతుడి శరీరంపై పసుపు రంగు టీషర్టు, బ్లాక్ షార్ట్ దరించిన ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## కొత్తూర్ మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): కొత్తూర్ మున్సిపాలిటితో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటిలో, ఫాతిమాపూర్, రెడ్డిపాలెం, గూడూరు గ్రామాలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించి యేసుక్రీస్తు శిలువను భుజాలపై మోస్తూ గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఫాతిమాపూర్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమాపూర్ చర్చి ఫాదర్ సీమోన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆల్బీన్‌రెడ్డి, చర్చి కౌన్సిల్ సభ్యులు దిలీప్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వినయ్, చార్లెస్ రెడ్డి, గ్రామస్తులు లూర్థు రెడ్డి, యాగారెడ్డి, మతియాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇన్నారెడ్డి, ఆరోగ్య రెడ్డి, బాలశౌరెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హై టెన్షన్ వైర్ల తగిలి భగ్గుమన్న వేప చెట్టు



**మొదటిపేజీ తరువాయి...** ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న విద్యుత్ అధికారులు వెంటనే కరెంటు సిబ్బంది అక్కడికి వచ్చి పరిశీలించినా కరెంటు వెల్ఫేర్లు సిబ్బంది ఏమీ చేయలేని స్థితిలో నిలబడ్డారు. కాలనీ వాళ్లందరికీ పలువురు ధైర్యం ఏం కాదని హామీ ఇచ్చారు. కాలనీ వాళ్ళందరూ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది గానీ విద్యుత్ సిబ్బంది గాని వెంటనే హై టెన్షన్ వైర్ల తీగలకు తగలకుండా అక్కడున్న వేప చెట్టును కొట్టివేయాలని కాలనీ వాళ్లు కోరుకున్నారు. విద్యుత్ అధికారులు సిబ్బంది స్పందించి శుక్రవారం గుడ్ ఫ్రైడే హాలిడే ఉండడంతో సిబ్బంది రాలేదని శనివారం వేప చెట్టును కొట్టేస్తామని అన్నారు. హుడా కాలనీ బస్తీవాళ్ళు ఎలక్ట్రీషన్, ఎలక్ట్రికల్ కు సంబంధించిన సామాగ్రిలను కాలిపోవడంతో కొంత నష్టానికి గురేరని స్థానికులు పేర్కొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...**

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా కొత్తరేషన్ కార్డులను త్వరలో అందజేయున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, తాళ్ళ రవీందర్, సంపత్ కుమార్, అంజయ్య గుప్తా, వెంకట్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కండె పాండు రంగయ్య, రవీందర్, యాదయ్య, రమేష్, నరేష్ నాయక్, జంగయ్య కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పాల మానయ్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ధనుంజయ, మాజీ సర్పంచ్ గుర్రం కరుణ శ్రీ కేశవులు, అప్పం శ్రీను, అబ్దుల్ ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్ ఖాద్రి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎంగలి ప్రసాద్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్లు దేవరశెట్టి మహేష్, నాజర్, కొప్పు విజేందర్, పులి కంటి మైసయ్య, షాబుద్దీన్, సురేష్ నాయక్, దుడ్డు కృష్ణ యాదవ్, అంజద్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో 18 ఏఎంజీఎల్ 02 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

## నేడు శంకర్ పల్లిలో భూభారతి 2025 అవగాహన సదస్సు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) నేడు శంకర్ పల్లి లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని శంకర్పల్లి తహసిల్దార్ సురేందర్ అన్నారు. శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శంకర్పల్లి మండల పరిధిలోని రామంతపూర్ గ్రామం పరిధిలోగల బద్దం మాణిక్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సదస్సుకు మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# స్పెషల్ అధికారి జర దేకో

**గుట్టుంపల్లిలో నిరుపేద కుటుంబం. ఇల్లు చూసి మంజూరీ చేయండి**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్,19): మండల పరిధిలోని గుట్టం పల్లి గ్రామానికి చెందిన లింగని రామయ్య ఇల్లు గత ఏడాది ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన దని బాధితుడు రామయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం మండల అధికారులు వచ్చి ఇల్లు ఫోటోలు తీసుకున్నారని నికు మొదటి లిస్టులోనే ఇల్లు వస్తుందని వారు తెలిపార నీ ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యదర్శి దగ్గరకు వెళ్లి అడిగితే లిస్టులో పేరు లేదని తెలిపారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా సంబంధత మండల అధికారులు కల్పించుకొని నాయొక్క ఇల్లు పరిస్థితిని చూసి నాకు ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు.

## పంట మార్పిడి పద్ధతులు పాటించాలి

**-రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కందవాడ గ్రామంలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ ఉద్యానశాఖ విశ్వవిద్యాలయం విద్యార్థులు రైతులకు పంటమార్పిడి పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. పంట మార్పిడి పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి ఉండవచ్చని రైతులకు సూచించారు. ఒకేరకమైన పంటలను దీర్ఘకాలం పాటు సాగుచేస్తే పంటలను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తెలిపారు. పంట మార్పిడి వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఉద్యాన విశ్వ విద్యాలయం విద్యార్థులు స్వాతి, ప్రీతి, అఖిల, లావణ్య, శారధ, సంతోష, సానియా తదితరులు ఉన్నారు.

## వివాహిత అదృశ్యం - కేసు నమోదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): ఇంట్లో గోడవపడి బయటకు వెల్లిన వివాహిత కనిపించకుండా పోయిన ఘటనపై కేశంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్ పేట గ్రామానికి చెందిన బట్టు స్పందన (23) గురువారం తన అత్తవారితో గొడవపడి తన ఇద్దరు పిల్లలను ఇంట్లోనే వదిలేసి ఎవరికీ చెప్పకుండా బయటకు వెల్లిపోయింది. ఎంతకూ ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో స్పందన మండల పరిధిలోని సంగెం గ్రామంలో తన తల్లి దగ్గరకు వెల్లి ఉంటుందని బావించిన ఆమె భర్త సురేష్ తన అత్త కూడలి బాలమణికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఈ విషయమై కూతురి ఆచూకీ కోసం ప్రయత్నించిన తల్లి బాలమణి ఎలాంటి ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు కేశంపేట సిఐ నరహరి తెలిపారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను

# విజయవంతం చేద్దాం

**పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ..**

**పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి.**




**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 18**
తొలి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబందించిన గోడ పోస్టర్ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి...కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దెవా చేశారు.కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు, వెంకట్,యాసారం మహేష్,జోగిరెడ్డి,శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవన నిర్మాణ పనులకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18)**
కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్ శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. మహిళా సంఘం భవనాన్ని మంజూరు చేయడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లేశం, గ్రామ కమిటీ అధ్యక్షుడు టి.భీములు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయి పరిహారం అందించాలి

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18):**
కొడంగల్ మండలంలోని అప్పాయి పల్లి శివారులోని సర్వే నెం.19లో మెడికల్, వెటర్నరీ కళాశాలల కోసం భూములు సేకరించిన ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించాలని రైతులు ఎరన్ పల్లి శ్రీనివాస్, శేఖర్ గౌడ్, నర్సప్ప, నర్సమ్మ తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం సర్వే నెం.19లో నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తామన్న పరిహారం పూర్తి స్థాయిలో ఇవ్వకుండా పనులు చేపట్టడం సరైంది కాదన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ జీవీ.సత్యనారాయణ అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడి పరిహారం అందించేందుకు కృషి చేస్తామని రైతులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బుగ్గయ్య, బుగ్గమ్మ, పకిరప్ప, అమృతప్ప, కిష్టయ్య గౌడ్, సావిత్రమ్మ, నారాయణ సింగ్, బాలప్ప, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సర్వే నెం.19లో నిరసన తెలుపుతున్న రైతులు

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు
- అల్లాపూర్ లో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వడ్ల నందు



**దారూర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18):**
అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లాలోని ధారూర్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో గురువారం రాత్రి వడగండ్ల వానకి దెబ్బతిన్న వరి పంటను మండల బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి పంట కి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకి ప్రభుత్వం అండగా ఉండాలని తక్షణమే రైతులకు ఎకరానికి 25,000/- రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా

**ఎమ్మెల్యే బుయ్యాని**

**ఎమ్మెల్యే చొరవతో జుంటుపల్లిలో మంచినీటి బోరు ఏర్పాటు**

**యాలాల మేజర్ న్యూస్:(ఏప్రిల్ 18)**



మండల పరిధిలోని జుంటుపల్లి పంచాయతీలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో ఎస్డీఎఫ్ నిధుల నుండి గ్రామంలో నీటి సమస్య ఉండడంతో వెంటనే సమస్యను గుర్తించి బోరు మంజూరు చేశారు.ఈ సందర్భంగా జుంటుపల్లి కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు విజయ్ కుమార్,ఆశప్ప లు కొబ్బరికాయ కొట్టి బోర్వెల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తమ మంచినీటి సమస్యను తీర్చడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తన ఎస్డీఎఫ్ నిధులను కేటాయించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి నాయకులు గ్రామస్తులు సురేష్, జంగం నాగేంద్రయ్య పంతులు అంజిలప్ప కృతజ్ఞతలు తెలిపారు,

## ఈనెల 27న వరంగల్ జరిగే సభపై మైటీ ఫంక్షన్ హాల్లో అవగాహన సమావేశం

**కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18):**

**హాజరుకానున్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు**



ఈనెల 27న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కొట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ కుమార్ తెలిపారు. నేడు కోటిపల్లి మండలం కరీంపూర్ గ్రామ సమీపంలోని గల మైటీ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించే అవగాహన సభకు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య నాయకుల తో సమావేశాన్ని ఏర్పాటు అనంతరం మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కావున ఈ సమావేశానికి పిఎస్పిఎస్ చైర్మన్, మాజీ ఏఎంసి చైర్మన్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్, సర్పంచుల సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ యూత్ అధ్యక్షులు, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్మిక విభాగం అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనాలని కోరారు.

# వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ ముస్లింల ర్యాలీ





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) వక్ఫ్ సవరణ బిల్లును నిరసిస్తూ ముస్లిం సోదరులు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నమాజ్ పూర్తి చేసుకున్న వారు బ్యానర్లు, ప్లే కార్డులు చేతబూని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, బిల్లుతో ముస్లింల హక్కులకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వారు చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కును మోడీ సర్కారు కాలరాస్తుందని విమర్శించారు. బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మజీద్ అధ్యక్షులు మాసుమ్, గౌస్ మైనుద్దీన్, జానీ భాయ్, సయ్యద్, సయ్యద్ మీర్, మైనార్టీ సోదరులు నయీమ్, జహంగీర్, జబ్బార్, మసూద్ , రజాక్, అల్తాఫ్, ఎజాస్, ఖాదర్, హైమత్, జాంగిర్ అలీ, జావిద్, అఫ్జల్, అహ్మద్, ముజీబుర్రహ్మాన్, జహంగీర్ బాబా, అక్రమ్,, కుదుర్స్ , జాంగిర్, సోహెబ్,అన్వర్, బాబా, అలీమ్, అజీమ్, అజ్జు, కలీం, ఫరీద్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18):మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో గల కోట మైసమ్మ ఆలయంలో శుక్రవారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కోట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, నాబిశీల (బొడ్రాయి) ప్రతిష్టాపన జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రధాన అర్చకులు రావిరాల పరమేశ్వర శాస్త్రి ఆద్వర్యంలో అర్చకులు భవాని ప్రసాద్, గ్రామ పెద్దలు కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మధులత దంపతులతో పాటు భక్తులు అమ్మవారికి అభిషేకం, అర్చన, హోమం, ఒడిబియ్యం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబాభవాని మాత దేవాలయ చైర్మేన్ ముత్యాల రాజు, ఆంజనేయ స్వామి దేశాలయం చైర్మెన్ దినేష్ రెడ్డి, డైరక్టర్లు యాదగిరి, ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచులు యాదయ్య, సాయిప్రసాద్ యాదవ్, మాజీ ఎంపిటిసి కావలి శ్రీశైలం, గ్రామ పెద్దలు పెంటారెడ్డి, నర్సింహ్మా రెడ్డి, చంద్రయ్య, యాదయ్య యాదవ్, శ్రీశైలం, శ్రీపాధ రెడ్డి, సురేష్, యాదయ్య, వెంకట్‌రాంరెడ్డి, శ్రీశైలం, కృపాద రెడ్డి, లింగం గౌడ్, శివ, రామకృష్ణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

★ఆర్కపల్లి కంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి రూ. **3.50**లక్షల విరాళం అందజేసిన కాంగ్రెస్ నాయకులు ముకురోజు కృష్ణమాచారి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): కంఠ మహేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆర్కపల్లి కాంగ్రెస్ నాయకులు ముకురోజు కృష్ణమాచారి ఆకాంక్షించారు. ఆర్కపల్లిలో గ్రామస్థులు, దాతల సహకారం, గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న కంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి తమ కుటుంబం సంపూర్ణసహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కంఠ మహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి తోడ్పాటు నందించాలని గౌడసంఘం నాయకులు, ఆలయకమిటి సభ్యుల కోరికమేరకు కాంగ్రెస్ నాయకులు కృష్ణమాచారి తనవంతుగా సుమారు 3లక్షల 50వేల రూపాయల సొంత నిధులతో ఆలయ గర్భగుడిలో టైల్స్, మండపంలో గ్రానైట్‌తో పాటు ప్రహరి లోపల బండలు ఏర్పాటుచేసేందుకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి, కళమ్మ దంపతులను ఆలయకమిటి సభ్యులు, గౌడసంఘం నాయకులు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం



కృష్ణమాచారి మాట్లాడుతూ సమాజ సేవా కార్య క్రమాలలో నిరంతరం ముందుంటానని, ఆర్కపల్లి కంఠమహేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి ప్రజలంతా తగిన విధంగా తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, గౌడ సంఘం నాయకులు దండు శేఖర్ గౌడ్, దండు శ్రీనివాస్‌గౌడ్, దండు వెంకటయ్య గౌడ్, కృష్ణ గౌడ్, బిక్షపతి, జంగయ్య గౌడ్, యాచారం రాములు గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, దశరథ గౌడ్, యా చారం కాటం గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం కాంగ్రెస్ పథకాలు

★మామిడిపల్లిలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18):పేదలకు వరంలా కాంగ్రెస్ పథకాలు ఉపయోగపడుతున్నాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి 12వ డివిజన్ రంగనాయకుల కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బడంగ్పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ, ప్రజలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. రాజ్యాంగం పట్ల వివక్షతను, బాపు మహాత్మా గాంధీ సేవల గురించి స్థానికులకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు జంగయ్య, లాల్ సతీష్ గౌడ్, బోల్లపల్లి కుమార్, సూర్నగంటి విజయ్, తిరుమలేష్, భాస్కర్, నరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల గోడ పత్రిక విడుదల



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 18): మహేశ్వరం, కందుకూరు మండల కేంద్రాలలో శుక్రవారం బిఓసి రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21,22 లలో జరుగు మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బి దత్తు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం మహేశ్వరి మండల కార్యదర్శి జి కోటేష్ ఉ. కోటేష్ నరసింహ యాదయ్య దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

★నూతన కమిటిని సత్కరించి అభినందించిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో శుక్రవారం రథసారధి లారీ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. 60మంది కమిటి సభ్యులు పాల్గొన్న ఈ సమావేంలో అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గుండె రామస్వామిగౌడ్, ఉపాధ్యక్షులుగా భావండ్లపల్లి రాములు, కమిటి సభ్యులు మాజీ వార్డుసభ్యులు మల్లేష్‌యాదవ్‌తో పాటు పాలకూర్ల పెద్దయ్యగౌడ్, నిరంన్‌గౌడ్, భాస్కర్, సయ్యద్ ఖలీల్, రహీం, కడారి శ్రీశైలం తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి గౌరవాధ్యక్షులు బొడ్డు యాదయ్య, ఆలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య (ధర్మ) యూత్‌కాంగ్రెస్ నాయకులు సలీం, పల్లేటి రాములు, బావండ్లపల్లి సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి తండ్లాడిన గిరిజనులు...



- ఈదురుగాలులతో నెలకొరిగిన విద్యుత్ స్తంభాలు
- ఐదు సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరాకు అంతరాయం
- అల్లాడిన పల్లె ప్రజలు.. రాత్రంత జాగరణ
- నెలకొరిగిన వరిపంట.. రాలిన వడ్ల గింజలు
- ఆందోళనలో అన్నదాతాలు
- రాత్రిపగలు కష్టపడి పని చేసిన విద్యుత్ సిబ్బంది



**పెద్దేముల్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18):** ఈదరుగాలులతో కూడిన వర్షం కారణంగా అడవి బిడ్డలు అతలకూతలమయ్యారు. విద్యుత్ స్తంభాలు నెలకొరగడంతో దాదాపు 30 గం టల పాటు కరెంట్ పూర్తిగా నిలిచిపోవడంతో గిరిజనులు అంధకారంలో మగ్గిపోయారు.ఈ సంఘటన పెద్దేముల్ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి...పెద్దేముల్ మండలంలో గురువారం సాయంత్రం 4 గంటల ప్రాంతాంలో ఈదురుగాలులు వీచాయి. దీంతో పెద్ద ఎత్తున చెట్టు నెలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. తాండూరు పట్టణంలోని రాజీవ్ గృహాకల్ప సమీపంలో ఉన్న 220 కేవీ సబ్ స్టేషన్ నుంచి పెద్దేముల్ మండలం, బంట్వారం మండలంలోని ఐదు సబ్టేషన్లు (గాజీపూర్, ఇందూర్, తట్టేపల్లి, తౌర్మామిడి , బంట్వారం) 33 కేవీ సబ్ స్టేషన్లు విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ సబ్టేషన్ల కింద 30కి పైగ గ్రామాలకు విద్యుత్ సరఫరా కొనసాగుతుంది. అయితే రాజీవ్గృహా సమీపంలో "ఉన్న బషీర్ మియా తండాతో పాటు పలు ప్రాంతాల్లో 33 కేవీ సబ్ స్టేషన్లకు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లలో పెద్ద పెద్ద చెట్లు పడ్డాయి. దీంతో పైన ఉన్న ఐదు సబ్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

**అల్లాడిన పల్లె ప్రజలు.... రాత్రంత జాగరణ...**

33 కేవీ వైర్లపై చెట్లు పడటంతో ఐదు సబ్ స్టేషన్లకు గురువారం సాయంత్రం 5 గంటలనుంచి శుక్రవారం రాత్రి వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు, తండా వాసులు చెబుతున్నారు. దాదాపు 30 గంటల పాటు కరెంట్ రాకపోవడంతో లేకపోవడంతో పల్లెల్లో ప్రజలు అల్లాడిపోయారు. రాత్రి అంత జాగరణ చేశారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో బోరు మోటర్లు పని చేయడం లేదు. దీంతో తాగునీటికి ప్రజలు తండ్లాడారు.కరెంట్ లేకపోవడంతో సెల్ఫోన్లు స్విచ్ఛాఫ్ ఆప్ అయ్యాయి.



**తాగునీటికి తండ్లాడిన గిరిజనులు..**

ముఖ్యంగా తట్టేపల్లి ప్రాంతంలోని బాయిమీదితండా, రచ్చకట్టతండా, అడికిచెర్లతో పాటు మరికొన్ని తండాలకు బుధవారం నుంచి కరెంట్ సరఫరా నిలిచిపోయింది. దీంతో సింగిల్ ఫేజ్ బోరు మోటర్లు పని చేయడం లేదు. దీంతో గిరిజనులు తాగునీటికి
తందారు. కనీసం తాగడానికి కూడా నీళ్లు లేవని అవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ బ్యాంక్లో ఉన్న కొద్దిపాటి నీటి కోసం గిరిజనులు బారులు తీరి నీటిని తెచ్చుకున్నారు.

**నెలకొరిగిన వరిపంట..**

తాండూరు మండలంలోని అంతారం, చెంగోల్, గౌతపూర్, ఎల్మకన్నెతో పాటు పెద్దేముల్ మండలంలోని మారెపల్లితండా, దుగ్గాపూర్, మంచ్పల్లిలో ఈదురు గాలులు వీచడంతో వరిపంట నెలకొరిగాయి. వరిపంట పొలాల్లో వడ్లగింజలు కిందపడిపోయాయి. దీంతో అన్నదాతాలు అందోళన చెందుతున్నారు.

## పోలీస్ నిర్లక్ష్యం...

# రెచ్చిపోతున్న దొంగలు..



- ⇨ వికారాబాద్ పట్టణంలో వరుస దొంగతనాలు
- ⇨ దొంగతనాలపై పోలీస్ లకు సమాచారం ఇచ్చినా ఫలితం శూన్యం
- ⇨ రాత్రి సమయాల్లో గస్తీ కాస్తున్న కాలనీ వాసులు

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 18):** వికారాబాద్ పోలీసులు నిర్లక్ష్యంతో దొంగతనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. రాత్రి సమయాల్లో పోలీస్ నిఘా లేకపోవడం వల్ల పలు కాలనీలోని ప్రజలు బయానికి గురువుతన్నారు. వికారాబాద్ పట్టణంలోని మణికంఠ నగర్, కలెక్టర్ ఆఫీస్ కాలనీ, ఎల్లమ్మ కాలనీలలో వరుస దొంగతనాలు జరుతున్నాయి. రాత్రి సమయాల్లో పోలీసులు గస్తీ వేయడం లేదని, ఫిర్యాదులు చేసినా పెద్దగా స్పందన లేదని స్థానికులు తెలుపుతున్నారు. "పోలీసులు ఎక్కడా కనిపించకపోవడం వల్ల దొంగలు అర్ధరాత్రి కూడా ఇంట్లోకి ప్రవేశించి నగదు, ఆభరణాలు అపహరిస్తున్నారని వాపోతున్నారు. పోలీసుల నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణమని పలువురు మండిపడుతున్నారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామని ఆదమరచి నిద్ర పోదామనుకున్నా తరచు దొంగతనాల తోకంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు. పట్టణంలో పోలీసులు నిఘా లేకపోవడంతో దొంగలు ధరాగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలుపుతున్నారు. ముఖ్యంగా మనికంఠ కాలనీలో పగలు ఉద్యోగం విధులు నిర్వహిస్తూనే రాత్రిపూట కాలనీలో గస్తీ కాసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంతకు ముందు కాలనీలో రెండు మూడు చోట్ల దొంగతనం జరిగిన నేపథ్యంలో పోలీసులకు సమాచారమిచ్చిన రాత్రిపూట వారు గస్తీ మరిచారని, పోలీస్లకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని పోలీస్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పోలీసు వ్యవస్థ తన పనితీరును మార్చుకొని, రాత్రివేళల్లో నిఘా బలగాల చురుకుదనాన్ని పెంచకపోతే, దొంగతనాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నివాసితులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి పట్టణంలోని పలు కాలనీలో దొంగతనాలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెంచాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



మనికంఠ నగర్లో రాత్రి వేళ గస్తీ కాస్తున్న కాలనీ

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి....

**దోమ,మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 18):**



దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులుమాజీ సర్పంచ్ చాపల వెంకటయ్య, ఏ ఈ ఓ శ్రావణ్ కుమార్,డిసిఎంఎస్ అధికారులు శ్యామా రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్,గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు కొత్త చంద్రయ్య,,చాపల శ్రీనివాస్, ఖాజా మైనదిన్ ,వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వీరసముద్రం, రవీర్యాల గ్రామాల భజన మండలి సభ్యులకు హార్మోనియం బహుకరణ

## షాద్ నగర్ గ్రంథాలయ మాజీ వైస్ చైర్మన్ అందేమహేశ్వర్



జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:(ఏప్రిల్,19): మండల పరిధిలోని రావీర్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని వీరసముద్ర ము గ్రామాల భజన మండలి సభ్యులకు శుక్రవారం నాడు గ్రంథాలయం మాజీ వైస్ చైర్మన్ మహేశ్వర్ హార్మోనియం ను బహూకరించారు. ఆయన మాట్లా డుతూ నేటి సంగీత ప్రపంచములో హార్మోనియం లేకుండా మనం సంగీతాన్ని ఊహించకపోవటం అలాగే గ్రామీణ ప్రాంతాలలో కూడా పౌరాణిక జానపద, విధినాటకలు, భజనలు, కూడా హార్మోనియం ది ఒక ప్రత్యేక సంప్రదాయ శై లి ఉట్టిపడుతుంది అని ఆయన అన్నారు. మరియు స్వరాల కల్పనలో, పాటలను రూపొందిస్తుంది అని ఆయన అన్నారు. పాటలకు బాణీల ను ఏర్పరచడం లో మొదటగా ప్రతి భక్తునికి గుర్తుకు వచ్చేది హార్మోనియం. అలాంటి కళ లా ను కాపాడడానికి వీరాసముద్రము భజన మండలి కి రవీర్యాల మాజీ ఎం పి టి సి కుమారుడు షాద్ నగర్ గ్రంథాలయ మాజీ వైస్ చైర్మన్ అందేమహేస్వర్ ప్రధానము చేశారు. అలాగే 50. మంది చిన్న పిల్లల కు చెక్క భజన లు చేయడం చాలా సంతృప్తిగా ఉందని ఆయన అన్నారు. చెక్క భజన కళాకారుడు శ్రీనును అభినందించారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ బాబు రావు, పల్లె మహేందర్ రెడ్డి, భజన మండలి సభ్యు లు, గరమస్తులు తదితరులు

# నూతన వధూవరులను ఆశీర్వదిం చిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఏప్రిల్ 19): చౌదరి గూడెం మండల పరిధిలోని గుల్టం పల్లి గ్రామానికి చెందిన సున్ దు మల్లేష్. తమ్ముడు శంకరయ్య యాదవ్ కూతురి వివాహ వేడుకలలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మల్లేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు మల్లేష్, శంకరయ్య లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోందుర్గ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ పడ కంటి వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్ జబ్బార్, గుల్టం పల్లి మాజీ సర్పంచ్ పెద్ద రాంరెడ్డి. మాజీ ఎం పి టి సి పులిమది గోపాల్. బైరంపల్లి అంజయ్య. పెద్ద కుర్వ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వక్ఫ్ చట్టం వెంటనే రద్దు చేయాలి

## శంషాబాద్లో ముస్లిం సంఘాలు శాంతియుత ర్యాలీ









శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18) : ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్చట్టంలో మార్పులు తెస్తు ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదించింది. ఇది పూర్తిగా భారత దేశంలో ముస్లిం సమాజానికి పూర్తి విరుద్ధంగా ఉంది అందుకు చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని ముస్లిం సంఘాలు ఆందోళనలు నిరసనలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగానే శంషాబాద్లో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నుంచి బస్టాండు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మాజీ కౌన్సిలర్లు జహంగీర్ ఖాన్, మస్రత్జా తాజ్బాబాలు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధాని ఆద్వర్యంలో ముస్లింలను టార్గెట్ చేస్తూ తీసుకుని వచ్చిన వక్ఫ్ సవరన నల్ల చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే ఈ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి ముస్లింలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం నడుపుతున్నారు. అందుకే ముస్లిం చట్టాలను తూట్లు పోడుస్తున్నారన్నారు. భారతదేశంలో ప్రజలు గంగాజమున తహతీబి అనే సోదర భావంతో వుండే వారిని నరేంద్ర మోడీ ప్రభుత్వం చిచ్చుపెడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరతీసిందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దేశంలో పరిస్థితి అశాంతి నెలకొంటుందని హెచ్చరించారు. దేశంలో బిన్నత్వంలో ఏకత్వం దెబ్బ తీయడానికి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ నుంచి పార్టీలకు అతీతంగా ముస్లింలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ఏడు మంది ట్రాన్స్ జెండర్స్‌ను పట్టుకున్న మీర్ పేట్ పోలీసులు

★రాత్రి వేళలో ట్రాన్స్ జెండర్స్ అసభ్యకర దుస్తులు ధరించి వికృత శ్రేష్టాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 18): ట్రాన్స్ జెండర్స్ ను మీర్ పేట్ పోలీసులు ఏడు మందిని పట్టుకొని వారిపై చట్టపరంగా కేసు నమోదు చేశారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మందమల్లమ్మ చౌరస్తా ఆర్ సి ఐ రోడ్డు వద్ద రాత్రి వేళలో రోడ్ల పక్కన ట్రాన్స్ జెండర్స్ ఆసభ్యకర దుస్తులు ధరించి,వికృత శ్రేష్టలు చేస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, రోడ్డుపై వెళ్లే వారికి అసౌకర్యం కలిగిస్తున్నారనీ అనే సమాచారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురు వారం రాత్రి మీర్ పేట్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేసి మందమల్లమ్మ చౌరస్తా,ఆర్ సి ఐరోడ్డు వద్ద 07 మంది ట్రాన్స్ జెండర్స్ ను పట్టుకున్నమన్నారు. వారిపై చట్ట పరంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇదేవిదంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ సీఐ నాగరాజు వెల్లడించారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన రాజేందర్‌కు సి.ఐ అభినందనలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో గత నాలుగేండ్లుగా కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఎలాంటి రిమార్క్‌లు లేకపోవడంతో ఆయనను హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోట్ చేస్తూ పోలీసుశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన రాజేందర్‌ను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ గుర్తు పట్టిలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎలాంటి రిమార్క్‌లు లేకుండ వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తిస్తే పదోన్నతులు వాటంతట అవే వస్తాయన్నారు. ప్రతి ఉద్యోగి ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ వరప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపతయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాసింగ్‌తో షేర్ సింగ్ యోగి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18): గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను సోమ వారం షేర్ సింగ్ యోగి గోషామహల్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలదండ వేసి, శాలు వాతో ఘనంగా సత్క రించారు. ఈ సంద ర్భంగా షేర్ సింగ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి వెన్నుముక్కల పనిచేస్తున్న గొప్ప నాయకుడు రాజాసింగ్ అని కొనియాడారు. ఆయనకు ప్రజల మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి జ్ఞానేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కన్వెషన్‌లో నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఉంటుందని తహసీల్దార్ కృష్ణయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నారని తెలిపారు. రైతులు, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 18): ఆర్కపల్లి గ్రామానికి చెందిన బండ నర్సింహ్మా, ఐలమ్మ దంపతుల కుమార్తే శ్రావణి వివాహం లింగంతో మర్రిగూడలో శుక్రవారం నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన చిలుకరాజు లక్ష్మయ్య , అంజమ్మ దంపతుల చిన్న కుమార్తే డాలి వివాహం మాల్‌లో నిర్వహించగా ఆయా వివాహాలకు యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, గ్రామనాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తనతో పాటు ఆర్కపల్లికి చెందిన ఇబ్రహీం, బండ రాములు, షాబుద్ధీన్, కాస మల్లేష్, బిక్కన్, శివ, మల్లేష్, సాయి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు తిరుపతిరెడ్డి వివరించారు.

# నేడు ప్రపంచ లివర్ దినోత్సవం

**-తెలుసుకోవాల్సిన లివర్ వ్యాధులపై 9 విషయాలు, -డా. రావుల ఫణి కృష్ణ, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు, జిఐ ,హెచ్పిబి ఆంకాలజిస్టు, బేరియాట్రిక్, మెటబాలిక్, -రోబోటిక్ సర్జన్, లివర్ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జీవనశైలి మార్పులే లివర్ వ్యాధులకు ప్రధాన కారణం, ప్రపంచవ్యాప్తంగా లివర్ వ్యాధులకు ప్రధానంగా కారణమని నివేదికలు చెబుతున్నాయి. నాన్-అల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మద్యపానం. అధికంగా ప్రాసెస్డ్ ఫుడ్,పంచదార, కొవ్వు పదార్థాలు తీసుకోవడం, కదలికలేని జీవనశైలి కారణంగా బరువు పెరుగుతున్నారు. దీని ఫలితంగా ఫ్యాటీ లివర్, టైప్ 2 దయాబెటిస్, మెటబాలిక్ సింగ్రోమ్ వంటి వ్యాధులు వస్తాయి. మద్యం పానాన్ని మానుకోవడం, సురక్షిత లైంగిక సంబంధాలు, డ్రగ్స్ మానివేయడం వంటి జీవనశైలిలో మార్పులు వల్ల లివర్‌ను రక్షించుకోవచ్చు.

• మద్యం లివర్‌కు హానికరం: ఎక్కువగా మద్యం తీసుకోవడం వలన లివర్, ప్యాంక్రియాస్, మెదడు పై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే పూర్తిగా మద్యం మానేయడం ఉత్తమం.తక్కువగా తీసుకుంటే లివర్ దానిని మెటబలైజ్ చేయగలదు. కానీ ఇది ఆరోగ్యకరమైన లివర్ ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుంది. ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి ఉన్నవారికి మాత్రం మద్యం పూర్తిగా మానివేయాలి.

• లివర్ వ్యాధి సైలెంట్ కిల్లర్: లివర్ వ్యాధుల ప్రారంభ దశలో లక్షణాలు కనిపించవు. మొదటగా ఇన్ఫ్లమేషన్ (హెపటైటిస్) వస్తుంది, దీని నుంచి సిరోసిస్ (లివర్ గట్టిపడడం) దశకు చేరుకోవడానికి 5-15 సంవత్సరాలు పడుతుంది. లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ముందంజ లోకి వెళ్లిపోయినట్టే. కాబట్టి రిస్క్ ఉన్నవారు ముందుగానే పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేయడం చాలా అవసరం.

• ఫ్యాటీ లివర్‌కు మందులతో పరిష్కారం లేదు :
ఫ్యాటీ లివర్‌కు మందులు తక్కువ ఉపయోగపడతాయి. జీవనశైలి మార్పుల ద్వారా బరువు తగ్గడం మాత్రమే ఫ్యాటీ లివర్‌ను రివర్స్ చేయగలదు. బరువు తగ్గడం ద్వారా మాత్రమే ఫైబ్రోసిస్, సిరోసిస్ నుండి తప్పించుకోవచ్చు. అవసరమైతే బేరియాట్రిక్ సర్జరీ కూడా అవసరం కావొచ్చు. మద్యం వల్ల వచ్చిన లివర్ డామేజ్‌కు మద్యం మానేయడమే ముఖ్య పరిష్కారం.

• పసకలు (జాండిస్) ఒక లక్షణం మాత్రమే %-% జాగ్రత్తగా ఉండాలి, మన దేశంలో జాండిస్ వచ్చినప్పుడు మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. చాలా వైరల్ హెపటైటిస్‌లు సహజంగా తగ్గిపోతాయి. కానీ నాటు వైద్యం వల్ల అనేకమంది డ్రగ్-ఇండ్యూస్డ్ లివర్ ఇంజురీకి గురవుతున్నారు. జాండిస్ అనేది ఒక లక్షణం మాత్రమే, వ్యాధి కాదు. ఇది రాళ్లు, క్యాన్సర్, ఇన్ఫెక్షన్లు, రక్త సంబంధిత వ్యాధులు వంటివి కారణంగా వస్తుంది, దీనికి నిపుణుల పరిశీలన అవసరం.

• లివర్ క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించాలంటే స్క్రీనింగ్ తప్పనిసరి: లివర్ క్యాన్సర్ మొదటి దశలో ఏ లక్షణాలు కనిపించవు. జాండిస్, నొప్పి చాలా ముందుగా ఉంటుంది.మద్యం సేవించేవారు, హెపటైటిస్ బి,సి ఉన్నవారు, మెటబాలిక్ వ్యాధులున్నవారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవాలి.

• లివర్ క్యాన్సర్‌కు ప్రత్యేక చికిత్స అవసరం:లివర్ క్యాన్సర్‌కు రేడియోథెరపీ, సాధారణ కెమోథెరపీ పని చేయవు. ప్రత్యేక టార్గెట్ థెరపీ, ఇమ్యునోథెరపీ, స్థానికంగా చేసే ట్రీట్‌మెంట్లు అవసరం. లివర్ ట్రాన్స్ప్లాంట్ కూడా కొంతమందికి అవసరం కావొచ్చు. ఈ చికిత్సలు చేయాలంటే మల్టీ-డిసిప్లినరీ టీమ్ ఉండే స్పెషలైజ్డ్ సెంటర్స్ అవసరం.• ప్రతి సిరోసిస్ రోగికీ ట్రాన్స్ప్లాంట్ అవసరం లేదు: లివర్ ఆకారాన్ని కాకుండా, దాని పనితీరును బట్టి ట్రాన్స్ప్లాంట్ అవసరమా లేదో నిర్ణయిస్తారు. స్కోర్ 16 కంటే ఎక్కువగా ఉన్నప్పుడు లేదా చైల్డ్ బి, సి స్టేజ్ వచ్చినప్పుడు మాత్రమే ట్రాన్స్ప్లాంట్ గురించి మాట్లాడాలి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో (అసైటీస్, ఎన్సెఫలోపతి, క్యాన్సర్) ముందుగానే ట్రాన్స్ప్లాంట్ అవసరం పడవచ్చు.• ఎండ్ స్టేజ్ లివర్ డిసీజ్‌కు ట్రాన్స్ప్లాంట్ పరిష్కారం: లివర్ ట్రాన్స్ప్లాంట్ ప్రయోగాత్మక విధానం కాదు.ఇది గత 40 ఏళు •గా విజయవంతంగా చేస్తున్న చికిత్స. భారతదేశంలో ఏటా 5000 కంటే ఎక్కువ ట్రాన్స్ప్లాంట్లు జరుగుతున్నాయి, 90-95% విజయం సాధిస్తోంది. పేషెంట్ ఆరోగ్య స్థితి మరియు వ్యాధి తీవ్రతపై ఆధారపడి ఫలితాలు మారుతాయి. కాబట్టి ఆలస్యం చేయకుండా నిపుణుల వద్దకు వెళ్ళడం అత్యంత అవసరం.

## ఖైరతాబాద్ షారూన్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్:గుడ్ ఫ్రైడే సందర్భంగా ఖైరతాబాద్‌లోని షారూన్ చర్చ్‌లో ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , కార్పొరేటర్ పి. విజయ రెడ్డి పాల్గొన్నారు.ఆమెతో పాటు స్థానిక నాయకులు జి. నరసింహ (ఎస్.సి. సెల్ ప్రెసిడెంట్, బంజారాహిల్స్ డివిజన్), జి. యాదగిరి ముదిరాజ్, మహిళా నాయకురాలు మాధురి, అనురాధ తదితరులు పాల్గొని ప్రార్థనలలో భాగస్వాములయ్యారు. గుడ్ ఫ్రైడే మహత్యాన్ని వివరించిన విజయ రెడ్డి సమాజంలో శాంతి, ఐక్యత, ప్రేమ పరస్పర గౌరవం వంటి విలువల ప్రచారానికి పిలుపునిచ్చారు.చర్చ్ నిర్వాహకులు ఈ ప్రత్యేక ప్రార్థనలను అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు భారీగా హాజరై వేడుకలను ఆధ్యాత్మికంగా చేసుకున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న హింసను నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్త ఆందోళన : వి. హెచ్. పి.

సోమాజిగూడ/మేజర్ న్యూస్:పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న మారణకాండను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా నిరసిస్తోంది. బెంగాల్ రాష్ట్రంలో హిందువులకు రక్షణ కల్పించాలని, ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. %ఔూఖ్% బిల్లు పేరుతో హిందువులను అత్యంత దారుణంగా హింసకు గురి చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు (శనివారం, 19వ తేదీన) నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షులు భోజన పల్లి నరసింహమూర్తి, జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి , జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్ల ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రాలను చేరాలని విన్నవించనున్నట్లు తెలిపారు. హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. వకఫ్ చట్టం పేరుతో హిందువులను టార్గెట్ చేసుకొని.. బంగ్లాదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర అలజడి సృష్టిస్తున్న ఉగ్రముఖలను కఠినంగా అణచివేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .

## వేసవి కాలం ముగిసే వరకూ మజ్జిగ పంపిణీ చేస్తాం

**- జీడి సంపత్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా ప్రతి రోజు తాను మజ్జిగ పంపిణి చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి 140 డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ కుమార్ గౌడ్ తెలి పారు. శుక్రవారం ఆయన తన ఆర్ కే నగర్, బస్ స్టాప్ వద్ద బట్టర్ మిల్క్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ గౌడ్ మాట్లా డుతూ..మానవ సేవే మాధవ సేవ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చోట్ల విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి మల్కా జిగిరి ప్రజలకు తమ వంతు సేవలు అందిస్తున్నా మని ఆయన తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద ఈ వేసవి కాలం పూర్యయ్యే వరకూ మల్కా జిగిరి డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి కూడళ్ళలో ప్రతి రోజు తామందరం పాదచా రులు, వాహనదారులకు, బస్సు ప్రయాణీకు లకు బట్టర్ మిల్క్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వేసవి కాలంలో తమ పనులు నిమిత్తం తప్పని సరిగా ఎండలో తిరిగే ప్రయాణికులకు చల్లని మంచి నీరు, మజ్జిగ అందిస్తే వారి దాహర్తి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సంజయ్, దొంతి శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, ప్రభాకర్,అనిత, మురళి,అరుణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్‌నుకల్సి శుభకాంక్షలు తెలిపిన రాష్ట్ర డి.జి.పి. డా. జితేందర్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన చైర్‌పర్సన్‌గా షమీమ్ అఖ్తర్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. జితేందర్,అదనపు డి.జి.పి.( లా అండ్ ఆర్డర్ )మహేష్ భగవత్‌లు మర్యాద పూర్వకంగా జస్టీస్ చైర్‌పర్సన్ షమీమ్ అఖ్తర్‌నుకల్సి పుష్పగుచ్చం అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్య సంజీవని.. ముఖ్యమంత్రి సహాయనిధి..

**-లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీలు చెక్కులు పంపిణి**



కొంపల్లి, మేజర్‌న్యూస్ః కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంకు చెందిన ఆకుల ధనుష్ గౌడ్ (20) తండ్రి ఏ.జుగల్ కిషన్, జగద్గిరిగుట్టకు చెందిన ఫర్హానా బేగం (55) భర్త మహమ్మద్ ఫైజుద్దీన్‌ల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 1.50 లక్షల చొప్పున మొత్తం మూడు లక్షల విలువ గల ఎల్ఓసీ చెక్కులను మంజూరు చేయించారు. ఈ క్రమంలో శుక్రవారం చింతల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు, నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఏ ఒక్క నిరుపేద అనారోగ్యంతో బాధపడుతున్నా నేనున్నానంటూ వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి సహాయం చేసే నాయకులు మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అజం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని భ్రమరాంబికా నగర్ లో నూతనంగా చేపట్టిన బాక్స్ డ్రైన్ పనులను శుక్రవారం కార్పొరేటర్ శ్రవణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం కన్నా ముందే బాక్స్ డ్రైన్ పూర్తి చేయాలని, తద్వారా మల్కాజిగిరిలో 80% వరద ముంపును నివారించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో రంగరాజన్, నర్సింహా, కృష్ణగౌడ్, లీలావతి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే కేపీవీ



కొంపల్లి, మేజర్‌న్యూస్ః దళితుల అభ్యున్నతి కోసం చేస్తున్న కృషికి గాను తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం ప్రధానం చేసే “దళితరత్న” అవార్డులకు ఎంపికైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సామాజిక కార్యకర్తలకు గురువారం సాయంత్రం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో సబ్ డివిజన్ అట్రాసిటీ (పీఓఏ) మానిటరింగ్ కమిటీ మెంబర్ మేకల నాగేష్, దళితరత్న అవార్డుల గ్రహీతలు డప్పు రామస్వామి, జోగు వెంకట్, బండ మహేందర్, అమృతయ్య, యు.అబ్రహం, కె.నాగులు, ఉప్పలయ్య, యేసు తదితరులు పాల్గొన్నారు.

# భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి'

# అవగాహన సదస్సులు

◆ ఏప్రిల్ 19 నుండి 26 వరకు మండల స్థాయిలో కార్యక్రమాలు మేడ్చల్ కలెక్టర్ గౌతం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్,18):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి %-% నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం' భూ సంబంధిత వివాదాల పరిష్కారాన్ని వేగవంతంగా, పారదర్శకంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ తెలిపారు. ఈ కొత్త చట్టంపై ప్రజల్లో, ముఖ్యంగా రైతులు, రైతు సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలలో అవగాహన పెంచే లక్ష్యంతో ఏప్రిల్ 19 నుండి 26 వరకు మండల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొదటి సదస్సు ఏప్రిల్ 19న మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 21న మేడ్చల్, 22న శామీర్‌పేట్, 23న మేడిపల్లి, 24న కీసర, 25న ఘట్కేసర్, చివరగా 26న దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. భూ భారతి చట్టంలోని నూతన నిబంధనలపై ప్రజల్లో అవగాహన పెరిగితే, భూ సేవల అందుబాటు మెరుగవుతూ, భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని కలెక్టర్ గౌతం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాల్లో రైతులు, ప్రజలు, రైతు సంఘాలు, ప్రభుత్వేతర సంస్థలు, ప్రజాప్రతినిధులు అధికంగా పాల్గొనాలని ఆయన



## సీఆర్ఆర్ రేమిడిక్స్ ప్లాంట్ ను ప్రారంభించిన

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....

**వికారాబాద్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్18):** ప్రతి ఒక్కరు వారివారికీ నచ్చిన వివిధ రంగంలో రాణించాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ లోని మేకలగండి వద్ద ఉన్న లక్ష్మికాంత్ రెడ్డి క్రషర్ మిషన్ వద్ద సిఆర్ఆర్ రేమిడిక్స్ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు వ్యాపార రంగంలో చేరి అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.





# గాలి వాన బీభత్సం...

◆ ప్రధాన రహదారి పై విరిగిపడిన పద్ద చెట్లు.

◆ జేసీబీ సహాయంతో చెట్లను తొలగించిన నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్.

**నవాబుపేట్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 18):** భారీ వర్షం, తీవ్రంగా వీచిన గాలులతో శుక్రవారం రోడ్లపై చెట్లు పడి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నవాబ్ పేట్ మండలం మామదాన్ పల్లి, ప్రధాన రహదారి పై పడ్డాయి. వృక్షాలు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై పడినటువంటి భారీ వృక్షాలను వాహనదారుల, గ్రామస్తుల, జేసీబీ సహాయంతో తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన ఎస్సై కే.అరుణ్ కుమార్ ని వాహనదారులు గ్రామస్తులు అభినందించారు.





## తాగునీరు, వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మున్సిపాలిటీ అధికారులకు పట్టడం లేదు

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతం రాఘవచారీ



**ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్ 18) :** కాచవాని సింగారంలో ప్రజలు మంచినీటి ఇబ్బందులతో పాటు వీధి దీపాలు లేక ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతం రాఘవ చారీ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ కాచవాని సింగారం గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేసిన నాటి నుండి మౌలిక సమస్యలపై అధికారులు పట్టించుకోవాడం లేదని, ఎవరిని అడిగినా నిధులు లేవంటూ దాటవేస్తున్నారని వేధన వ్యక్తం చేశారు. మా గ్రామంలో వసులు చేసిన పన్నులు ఎక్కడకి పోతున్నాయని, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు పన్నులు ఎలా వసులు చేస్తారని ప్రశ్నించారు. నెలల తరబడి వీధి దీపాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వేసవి ఎండలు మండిపోతుంటే మంచినీటి ఇబ్బందులతో ప్రజలు ఎన్నో అవస్తలు పడతున్నారని, ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే మున్సిపాలిటీ కార్యలయం ముందు మహిళలతో ఆందోళన చేపడుతామని హెచ్చిందించారు.

## నేడు భూ భారతి పై అవగాహన సదస్సు....

### తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్18)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం 2025 అమలుపై రైతులకు అవగాహన కల్పించేందుకు నేడు ఉదయం 10 గంటలకు మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామం లోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేసినట్లు మూడు చింతలపల్లి మండల తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రజతోత్సవానికి అధిక సంఖ్యలో తరలాలి:

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి




**ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 18):** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఘట్కేసర్‌లో పర్యటించిన మల్లారెడ్డి యంనంపేట్ చౌరస్తాలో మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రంను ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ రజతోత్సవ వాల్ పోస్టర్ను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాకాలను ఆవిష్కరించి, వరంగల్ లో జిల్లాలో జరిగే రజజోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి నాగులపల్లి రమేష్, పన్నాల కొండల్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

